ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

బెల్లంపల్లి, జనవరి 4: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపకార వేతనాలు, బోధనా రుసుముకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.ఎస్.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు 2023-24 విద్యాసంవత్సరానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు తేదీని ఈ నెల 31 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ , మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

బెల్లంపల్లిరూరల్, జనవరి 4: బెల్లంపల్లి రాంనగర్ రైల్వేట్రాక్‌పై రైలు కింద పడి బెల్లంపల్లి ఇందిరానగర్‌కు గద్దల వెంకటేశ్ (32) అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటేశ్ తాపీమేస్త్రీగా పని చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియరాలేదని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

My Client, Sri Gadapa Anjaiah, S/o. Sri Rajanna, filed a case against Gadapa Rakesh, S/o. Rajender, vide O.S.No. 9 of 2023 on the file of Hon'ble Principal District Judge at Mancherial to direct the defendant to execute and register the sale deed in favour of me or in favour of my nominee or nominees in terms of Sale Agreement Dated 02-03-2022 in respect of schedule property in House bearing No. 4-238 with GI Sheets along with open land admeasuring 509 Sq.yards, situated at Sy.No. 92, Block No. 4. Garmilla Shivar and bounded by: NORTH: 40' Road, SOUTH: Chipurshetti Chandra Shekar, EAST: Plot of Gadapa Umesh, WEST: Plot of Gadapa Padma.

All the public are hereby cautioned not to enter into any clandestine transaction with the above mentioned person in respect of above mentioned property. If they do so they are at their risk and they will be treated as abettor colluded with the above persons and liable for civil and criminal proceedings.

Smt. AVS Laxmi, Advocate
#1095/9, St. No. 14, Vidyanagar,
Hyderabad-500 044.
Hyderabad, Dt: 04-01-2023.

సమస్త తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-AII

CHANGE OF NAME

★I, MOHAMMAD MISBHAUDDIN, S/O. MOHAMMAD KHAJA AZEEMUDDIN. (Old name) R/o. H.No. 1-91. Sub-station road, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as MD MISBAUDDIN S/O AZEEMUDDIN KHAJA (New Name).
NTK-317325

CHANGE OF NAME

★I, CHENNA SRINIVAS RAO, S/O. CHENNA MONDAIAH. (Old name) R/o. H.No. 1-304/1, Hanuman Basthi, Rebbena. Komurambheem Asifabad District., I have Changed my name as CHENNA SRINIVAS S/O MONDAIAH (New Name).
NTK-317327

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల సంప్రదించండి...
GST 5% వర్తించును
సంప్రదించండి: 91827 77676, 91827 77679
ఆఫీస్: 91827 77671, 91827 77677

ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

ఆలయ ఆవరణలో భక్తుల సందడి

భైరవకోనపై భక్త జన సందడి

- భైరవ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు
- పలు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

కోటపల్లి మండలంలోని పారుపల్లి సమీపంలోని భైరవ కోనపై భైరవుడి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి అభిషేకం, సింధూర లేపనం, వస్త్రాలంకరణ, పుష్పార్చనతో ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. జయంతి సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించి సరికొత్త శోభను తీసుకువచ్చారు. స్వామివారి దర్శనం కోసం కోటపల్లి, చెన్నూర్ మండలాలతో పాటు మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, చుట్టు పక్కల మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ బృందం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అనంతరం అన్నదానం చేశారు.

-కోటపల్లి, జనవరి 4

సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్
- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, జనవరి 4: సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. పట్టణంలోని ఏఎంసీ గ్రౌండ్ ఆవరణలో గురువారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గంలోని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం పద్మశాలీ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కుటుంబాన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, కన్నెపల్లి, భీమిని మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమ పరిశీలన

పట్టణంలోని బూడిదగడ్డ బస్తీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిమంద రమేశ్, పట్టణ, వార్డు నాయకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు శంకుస్థాపన

బెల్లంపల్లిరూరల్, జనవరి 4: బెల్లంపల్లి మండలంలోని చాకేపల్లి నుంచి చంద్రవెల్లి గ్రామం వరకు రూ.2.60 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం చాకేపల్లి జడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని కార్యక్రమం తీరును పరిశీలించారు. అర్హులందరూ 6 గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపీపీ గొమాస శ్రీనివాస్, సర్పంచ్ జంబి సురేశ్, ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, పీసీసీ ప్రచార కన్వీనర్ నాథరి స్వామి, మండల జనరల్ సెక్రటరీ జాడి మహేశ్, కాంగ్రెస్ నాయకులు తొంగల మల్లేశ్, దుర్గం గోపాల్, జమ్మికుంట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

వేమనపల్లి, జనవరి 4 : వేమనపల్లి మండల పరిషత్‌కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో లక్ష్మయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నీల్వాయి పంచాయతీ కార్యాయలంలో చెక్కులను అందిస్తారని తెలిపారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

జిల్లా స్థాయిలో వెల్గనూర్ విద్యార్థి ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దండేపల్లి, జనవరి 4 : వినియోగదారుల హక్కులు-రక్షణ అనే అంశంపై జిల్లా స్థాయిలో గత నెల 30న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రతిభ పరీక్షలో మండలంలోని వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని మ్యానే అక్షయ ప్రథమ స్థానం సాధించింది. జిల్లాలో మొత్తం 30 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా అక్షయ ప్రథమ స్థానంలో నిలిచింది. అక్షయను గురువారం స్థానిక పాఠశాలలో హెచ్ఎం విజయలక్ష్మి, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు నర్సింహులు, ఉపాధ్యాయులు అభినందించి బహుమతి అందజేశారు.

మైసమ్మ ఆలయంలో చండీ హోమం

చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

రామకృష్ణాపూర్, జనవరి 4: క్యాతనపల్లిలో 9వ వార్డు పరిధి(బొక్కలగుట్ట పంచాయతీ శివారు)లో జాతీయ రహదారిపై గల గాంధారి మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చండీ హోమంగురువారం ప్రారంభమైంది. లోక కల్యాణార్థం, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చూడాలని అమ్మవారిని కోరుతూ మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు హోమంలో 8 జంటలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శిబిరానికి తరలిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

బెల్లంపల్లి, జనవరి 4: బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్‌ను గద్దె దించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వేర్వేరుగా పావులు కదుపుతున్నారు. ఈ నెల 12న అవిశ్వాసానికి సంబంధించిన సమావేశం నిర్వహించడానికి కలెక్టర్ బదావత్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ప్రత్యేక బస్సులో బీఆర్ఎస్ కౌన్సిలర్లు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. బెల్లంపల్లిలో మొత్తం 34 వార్డులు ఉండగా మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో 12 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌కు 21, బీజేపీకి ఒక కౌన్సిలర్ ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి చైర్‌పర్సన్‌గా గోసిక రమేశ్, వైస్ చైర్మన్‌గా షేక్ అఫ్సర్ బరిలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. కాంగ్రెస్ నుంచి మరో ఇద్దరు ఆశావాహులు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కోటపల్లి, జనవరి 4 : కోటపల్లిలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె శంకర్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగంలోని సమస్యల పరిష్కారం కోసం పోరాడి సాధించుకునే ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, దామోదర్ రెడ్డి, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కోమట్ల బాపు, అంజన్‌కుమార్, మూర్తి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, జనవరి 4 : మంచిర్యాల పట్టణంలోని కార్మల్ కాన్వెంట్ హై స్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ డయాసిస్ బిషప్ డాక్టర్ ప్రిన్స్ ఆంటోనీ, రెవ జోసెఫ్ కున్నత్, మధర్ జియో పిలిప్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేశ్ గౌడ్, ఎంఈవో జాడి పోచయ్య, సిస్టర్ రినెట్, సిస్టర్ జ్యోతిస్ మారియా, ప్రిన్సిపాల్ సిస్టర్ రిన్సీలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఏండ్లలో కార్మల్ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారన్నారు. ముమ్ముందు నాణ్యమైన బోధన అందిస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తామన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లావణ్య, సంపత్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

- అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్

కాసిపేట : మద్దిమాడలో ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

లక్షెట్టిపేట : ప్రజా పాలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

కాసిపేట, జనవరి 4 : ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని అదనపు కలెక్టర్ రాహుల్ పేర్కొన్నారు. గురువారం కాసిపేట మండలంలోని మద్దిమాడ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాహుల్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 5 గ్యారెంటీల పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గంగారాం, ఎంపీడీవో ఎంఏ అలీం, సర్పంచ్ ఆడె జంగు, ఏఈ వినయ్, హెచ్ఎం సుధాకర్ నాయక్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, జనవరి 4: ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. పట్టణ మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కేంద్రాలను ఆయన గురువారం మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 6న వరకు సమర్థవంతంగా ఈ కార్యక్రమం పూర్తిచేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా సెంటర్ల పరిసరాల్లో ఉండే అర్హులందరితో దరఖాస్తు చేయించాలని సూచించారు. ఇప్పటి వరకు మున్సిపాలిటీలో సుమారు 5600లకు పైగా దరఖాస్తులు వచ్చాయని, మండలంలోని అన్ని గ్రామాల్లో కలిసి ఇప్పటి వరకు సుమారు 8394 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీవో ప్రసాద్ వెల్లడించారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, జనవరి 4: చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డుల్లో అధికారులు గురువారం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ గంగాధర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

మంచిర్యాలలో..

మంచిర్యాలటౌన్, జనవరి 4: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షించారు.

వేమనపల్లి మండలంలో..

వేమనపల్లి, జనవరి 4 : మండలంలోని చామనపల్లి, సూరారంలో ఎంపీటీసీ సంతోష్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీ వో బాపురావు , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ , అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సువర్ణ, ఈసీ రాజారాం, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, సంతోష్‌రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, తదితరులున్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, జనవరి 4 : మండలంలోని లింగాలలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో రాధాకిషన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జన్నారంలో..

జన్నారం, జనవరి 4 : మండలంలోని బాదంపెల్లి, చింతలపల్లె, లోతొర్రె, దేవునిగూడెం గ్రామాల్లో ఎంపీడీవో అరుణారాణి, తహసీల్దార్ వేణుగోపాల్ , ఎంఈవో విజయ్‌కుమార్, త్రీసంధ్య, అక్రముల్లా, కార్యదర్శి రాహుల్, సందేశ్, ముజఫర్ అలీఖాన్, రమేశ్ తదితరులు దరఖాస్తులు స్వీకరించారు.

చెన్నూర్ మండలంలో..

చెన్నూర్ రూరల్, జనవరి 4: చెన్నూర్ మండలంలోని అంగ్రాజ్‌పల్లి, కాచన్‌పల్లి, సుద్దాల, వెంకంపేటలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఎంపీవో అజ్మత్ అలీ, ఏపీవో గంగా భవానీ, ఐకేపీ ఏపీఎం ప్రమీల, ట్రాన్స్‌కో ఏఈ భాస్కర్, ఏఈవోలు సాగర్, రాజశేఖర్, వనదేవి, దివ్య, సర్పంచులు పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 4 : మండలంలోని ఎడగట్ట, పిన్నారం, బబ్బెరచెలుక, రాజారాం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే భాస్కర్, ఎంపీవో అక్తర్ మొహియుద్దీన్, ఏవో మహేందర్, తహసీల్దార్ మహేంద్రనాథ్, డీటీ నవీన్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ బద్రీనాథ్ స్వామి, మిషన్ భగీరథ ఏఈ వివేక్ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, జనవరి 4 :మండలంలోని పెద్దనపల్లిలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో సర్పంచ్ వేముల కృష్ణ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, స్పెషల్ ఆఫీసర్ గంగారాం, తహసీల్దార్ భోజన్న, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, ఏవో దేవులపల్లి వందన, ఉప సర్పంచ్ సోమని మైసక్క, ఏ పీఎం వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, జనవరి 4: క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాలలో వార్డు అధికారులు, సిబ్బంది దరఖాస్తులను స్వీకరించారు. మరోరెండు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

8,879 దరఖాస్తుల స్వీకరణ

బెల్లంపల్లిరూరల్, జనవరి 4: మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో డిసెంబర్ 28 నుంచి జనవరి 4 వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి మొత్తం 8,879 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో డీ రాజేందర్, తెలిపారు.

'ఊర చెరువును కాపాడాలి'

భీమారం, జనవరి 4 : ఊర చెరువు ఆక్రమించిన అసలైన దొంగలను బయట పెట్టాలని, కబ్జాదారుల నుంచి ఊర చెరువును కాపాడాలని రైతు కట్కూరి ప్రకాశ్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కట్కూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో 15 సార్లు సర్వే చేసినా చెరువును కబ్జా నుంచి కాపాడలేదని తెలిపారు. 2020 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ భారతీ హోళికేరి ఆదేశాల మేరకు సర్వే నిర్వహించి హద్దులు వేశారని కానీ కొందరు పెత్తందారులు హద్దులు తొలిగించి కబ్జా చేశారని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. బుధవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మళ్లీ జాయింట్ సర్వే పేరుతో పట్టాలో ఉన్న మా భూముల మీదకి వచ్చి సర్వే పేరుతో ఇబ్బంది పెడుతున్నారన్నారు.గతంలో చెరువు కాపాడాలని ఆర్డీఐ కింద ఇరిగేషన్ అధికారులకు దరఖాస్తు పెడితే తమ వద్ద ఎఫ్‌టీఎల్, డీపీఆర్, ఎలాంటి రికార్డులు లేవని రాతపూర్వకంగా ఇచ్చారని తెలిపారు. చెరువును కబ్జా దారుల నుంచి కాపాడాలని, తమను అధికారులు అనవసరంగా ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట కట్కూరి లక్ష్మి, కట్కూరి రణధీర్‌రెడ్డి తదితరులున్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

మందమర్రిరూరల్, జనవరి 4: మండలంలోని అందుగులపేటకు చెందిన రామంచ రాములు 10 రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. గురువారం కాంగ్రెస్ పార్టీ మందమర్రి మండల ఇన్‌చార్జి కడారి జీవన్‌కుమార్ రూ. 5వేల, నాయకులు రూ.5వేలు కలిపి పదివేల నగదును మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి సందీప్, కుమార్, ఎండీ నాసర్, అంకం రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రమాద బీమా చెక్కు పంపిణీ

ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న బ్యాంకు అధికారులు

సీసీసీ నస్పూర్, జనవరి 4: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాంపల్లి శాఖ కార్యాలయంలో రూ.20లక్షల ప్రమాద బీమా చెక్కును మృతుడు సిల్వేరు సత్తన్న కుటుంబ సభ్యులకు టీజీబీ బ్యాంకు జీఎం కేవీ ప్రసాద్, రీజినల్ మేనేజర్ మురళిమోహన్ అందజేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారుడు సిల్వేరు సత్తన్న ఎస్‌బీఐ బ్యాంకులో రూ.1000తో జనరల్ ప్రమాద బీమా చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు సత్తన్న నదిలో మునిగి చనిపోయాడు. దీంతో ఆయనకు ఎస్‌బీఐ ప్రమాద బీమా కింద రూ.20లక్షలు మంజూరయ్యాయి. ఖాతాదారుడికి నామినీగా ఉన్న ఆయన భార్య సిల్వేరు సత్తవ్వకు బీమాకు సంబంధించిన రూ.20లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీబీ మేనేజర్ రాజేశ్‌ప్రసాద్, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ ప్రసన్నకుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

దండేపల్లి, జనవరి 4: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని తాళ్లపేట కాంప్లెక్స్ పరిధిలో గల సీనియర్ మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కాంప్లెక్స్ సమావేశం నిర్వహించిన అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి సావిత్రీబాయి పూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుదర్శన్, రిసోర్స్ పర్సన్ కొండు జనార్దన్, మహిళా ఉపాధ్యాయులు వసంత, మనోరమ, పద్మజ, సీఆర్పీ రాజ్‌మహ్మద్ పాల్గొన్నారు.

నియామకం

బెల్లంపల్లి, జనవరి 4: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షుడిగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన రేణికుంట్ల శ్రీనివాస్ నియామకమయ్యారు. క్లబ్ కార్యవర్గాన్ని గురువారం హైదరాబాద్‌లో ఎన్నుకున్నారు. అంతర్జాతీయ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ చేతుల మీదుగా శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పదవి రావడానికి సహకరించిన వాసవీ క్లబ్ బెల్లంపల్లి, వాసవీ క్లబ్ జిల్లాల 107, అంతర్జాతీయ మాజీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి

సీఅండ్ఎండీకి నాయకుల అభినందనలు

సీఅండ్ఎండీకి అభినందనలు తెలుపుతున్న నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 4 : సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్(సీఅండ్ఎండీ)గా నియామకమైన ఎన్ బలరామ్‌ను గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిసి అభినందించి సన్మానించారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దూట ఓదెలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి, కేంద్ర ఉపాధ్యక్షుడు ఆరెపల్లి రాంచందర్, సలహాదారు పులి మోహన్, ఉపాధ్యక్షుడు కెనడీ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దామెర ప్రవీణ్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నీలబోయిన కుమార్ సీఅండ్ఎండీని కలిసి అభినందించి సన్మానించారు. 2024 క్యాలెండర్‌ను సీఅండ్ఎండీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చెరుపల్లి సురేశ్, పిట్ కార్యదర్శి ప్రశాంత్, అశోక్ పాల్గొన్నారు.

ఎస్ఎల్‌పీ ఉద్యోగోన్నతులు వెంటనే ఇవ్వాలి

శ్రీరాంపూర్, జనవరి 4 : సింగరేణి కార్మికులకు యాజమాన్యం వెంటనే ఎస్ఎల్పీ ఉద్యోగోన్నతి కల్పించాలని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. వేజ్‌బోర్డు ఒప్పందం ప్రకారం కార్మికులకు ఎస్ఎల్‌పీ ఉద్యోగోన్నతులు అండర్ గ్రౌండ్ కార్మికులకు 5 సంవత్సరాలకు, ఉపరితల కార్మికులకు 8 సంవత్సరాలకు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ సంవత్సరం ఇంకా ఇవ్వలేదన్నారు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాదీ జనవరి మొదటి వార